తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
గురువారం
16 జనవరి 2025
పేజీలు : 08
Follow :

# చుక్కాని లేని నావ

# బీజేపీ..?

- ఎవరికివారే..యమునా తీరే..
- నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడుతున్న వైనం..
- నేనంటే.. నేను అంటున్న నాయకులు..

గోదావరిఖని, జనంసాక్షి:
పెద్దపల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నిర్మాణంపై దృష్టి పెట్టాల్సిన నాయకులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడంలేదన్న ఆరోపణలున్నాయి.ఎవరికి వారే..యమునా తీరే అన్నట్టుగా బీజేపీ పరిస్థితి ఉంది. బీజేపీ క్యాడర్‌ను పట్టించుకోవడం లేదని..అందరిని సమన్వయం చేయాల్సిన పార్టీ పెద్దలు ఆ దిశగా నడవడం లేదని పలువురు అంటున్నారు.బూత్ కమిటీలు పూర్తిగా నిర్మాణం కాకపోయినప్పటికీ మరోసారి జిల్లా అధ్యక్ష పదవీ తన అనుచరులకే రావాలనే ఉద్దేశంతో..జిల్లా ఎన్నికకు సంఖ్యాపరంగా కావలసిన పెద్దపల్లి, మంథని మండల అధ్యక్షులను అనుభవం లేని వారిని నియమించారన్న ఆరోపణలున్నాయి. బీజేపీ నాయకులను,



కార్యకర్తలను సమన్వయం చేయక పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారు. అనుభవం లేని వారిని మండల అధ్యక్షులుగా నియమిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటి వరకు ఏ నాయకుడు కూడా పార్టీలోని కిందిస్థాయి కార్యకర్తలను బలోపేతం చేయడంలేదు. పార్టీని సమన్వయం చేసే నాయకుడు ఒక్కరు కూడా లేడని పలువురు వాపోయారు.కేవలం నాయకులు వారికి సంబంధించిన వారితోనే కార్యక్రమాలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

**పెద్దపల్లి బీజేపీలో నాయకత్వ లేమి:**
బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వున్నప్పటికి హైదరాబాద్‌కే పరిమితమయ్యారని పలువురు అంటున్నారు. జిల్లాలోని కార్యకర్తలను పట్టించుకోవడంలేదన్న వాదనలు వినవస్తున్నాయి. సోమారపు సత్యనారాయణ జిల్లా అధ్యక్షునిగా ఉన్నప్పటి నుంచి బీజేపీలో కమిటీలు లేవు.కమిటీలు లేకనే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్‌రెడ్డికి మంథని నియోజకవర్గంలో కేవలం నాలుగు వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. మిగతా 2లో..

# అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు

- ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యం
- గర్రెపల్లి మండలం ఏర్పాటుకు కృషి
- ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీఆర్ఎస్ కుటిల యత్నాలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



సుల్తానాబాద్,జనవరి 15(జనంసాక్షి) :
మండలం గొల్లపల్లి గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు రూ.10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేయనున్న,సిసి రోడ్డు ప్రనులను బుధవారం ప్రజాప్రతినిధులతో స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఒక్క తెల్ల రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈనెల 26 నుండి రైతు కూలీలకు నెలకు రూ.1 వేయి చొప్పున సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రైతు భరోసా ఎకరానికి 12 వేలకు పెంచడం జరిగింది అన్నారు. త్వరలోనే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. అర్హులైన అందరికీ దశలవారీగా ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాను ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ గర్రెపల్లి కొత్త మండలాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. మిగతా 2లో..

# ఏసీబీకి పట్టుబడ్డ అవినీతి అధికారి?

**జగిత్యాల బ్యూరో ,జనవరి 15, (జనంసాక్షి):**
లంచం తీసుకుంటూ జగిత్యాల జిల్లా మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ ఆసిఫోద్దిన్ ఏసీబీకి చిక్కారు. భూ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు కార్యాలయంలో ఏసీబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు.మెట్ పల్లి పట్టణంలో సాయిరాం కాలనీ లోని 266 గజాల స్థలం ను మార్టిగేజ్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ పదివేలు డిమాం డ్ చేశారు. స్తోమత లేని భూ యజమాని ఎసిబికి సమాచారం అందించాడుదీంతో ఏసిబి డిఎస్పి రమణమూర్తి కార్యాలయం పై దాడులు నిర్వహించి అవినీతి అధికారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.మొదటి విడతలో రూ. 5 వేలు లంచం తీసుకుంటుం డగా ఎసిబి అధికారులు సబ్ రిజిస్ట్రార్ ను పట్టుకున్నారు. అలాగే ఔట్ సోర్సింగ్ అటెండర్ బాణోతు రవి కుమార్, డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ ఆర్మూర్ రవిని అదుపులోకి తీసుకున్నా మని ఏసీబీ అధికారులు తెలిపారు.



# పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలి

**జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 15 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం రోజు కలెక్టర్ జిల్లా ఉన్నత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ది పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని ఆర్ఐ, ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయాలని నేటి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల20లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 21 నుండి గ్రామ సభల /మున్సిపల్ వార్డ్ లలో సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా మిగతా 2లో..

# చుక్కాని లేని నావ బీజేపీ..?

దీనితో బీజేపీ బలం ఎంతవరకు ఉందన్నది తేల్చుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.రామగుండం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కందుల సంధ్యారాణికి 12వేల ఓట్లు వచ్చాయి.పెద్దపల్లి నియోజకవర్గం నుంచి దుగ్యాల ప్రదీప్‌రావుకు ఆరు వేల ఓట్లకుపైగా పడ్డాయి.బీజేపీ నాయకుల అనాలోచిత నిర్ణయాలతో మండల అధ్యక్షులను అనుభవం లేని వారిని నియమిస్తూ..వారి అనుచరులకే పార్టీ పదవులు కట్టబెట్టి పార్టీకి ద్రోహం చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది.పార్లమెంట్ ఎన్నికలలో జిల్లా అధ్యక్షుని సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి దాదాపు అరవై వేల ఓట్లు రావడం పట్ల పలువురు విస్మయానికి గురయ్యారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం పార్టీ మీనమేషాలు లెక్కిస్తున్నదని పలువురు వాపోయారు.జిల్లాలో కార్యకర్తలు ఏదైన ఆపదలో వున్నప్పుడు పట్టించుకోకుండా.. పెద్దనాయకుల మన్ననలు పొందేందుకు కృషి చేస్తున్నారన్న ఆపోహ ఉంది.

**అధ్యక్ష పదవీకి పోటీపడుతున్న నాయకులు:**
పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్ష బరిలో ఉన్న నాయకులు గోదావరిఖని నుంచి రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయినా కందుల సంధ్యారాణి, పెద్దపల్లి పార్లమెంటు కో-కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్‌యాదవ్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య, సీనియర్ బీజేపీ నాయకులు క్యాతం వెంకటరమణ, పెద్దపల్లి రవీందర్, ఆర్‌ఎస్‌ఎస్ నుంచి ముస్కుల భాస్కర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి గతంలో అధ్యక్ష బరిలో ఉన్నాడు.ఆయనకు పార్టీ అండగా నిలిచింది. చివరి నిమిషంలో ఆయనకు బదులుగా చందుపట్ల సునిల్‌రెడ్డిని నియమించారు.బల్మూరి వనిత, పెద్దపల్లి నుంచి శిలారపు పర్వతాలు, గొట్టెముక్కుల సురేష్‌రెడ్డి, ఓదెల నుంచి కర్ర సంజీవ్‌రెడ్డి, మంథని నుంచి చల్లా నారాయణరెడ్డి, చందుపట్ల సునీల్‌రెడ్డి పోటీలో ఉన్నారని తెలుస్తోంది.

**ప్రజాసమస్యలు-పథకాలు:**
ప్రజాసమస్యలు..పథకాలు..రైతు రుణమాఫీ, రైతు భరోస లాంటి విషయాలలో రైతులకు బాసటగా నిలువాల్సి ఉన్నప్పటికి, చిన్నచితక కార్యక్రమాలు చేశారే తప్ప పెద్దగా ఒరగపెట్టింది ఏమిలేదని పలువురు పేర్కొన్నారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయకపోవటం, కాంగ్రెస్ ప్రభుత్వం  ఇచ్చిన ఆరు గ్యారంటీలు..420 హామీలపై పోరాటం చేయకపోవటంతో జిల్లాలో పార్టీ నామమాత్రంగా ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.మూడు నియోజక వర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు చేస్తున్న పనులను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నం చేయకపోవడం పట్ల బీజేపీ శ్రేణులు ఒకింత ముభావం వ్యక్తం చేస్తున్నారు.

**దాడులు..ప్రతి దాడులు:**
పెద్దపల్లి జిల్లాలోని ఓ ఏరియాలో కొంతమంది బీజేపీ నాయకులు కొట్టుకున్నట్టు తెలిసింది.కొందరి  నాయకులపై దాడి చేయడంతో..వారు కూడా ప్రతిదాడి చేశారని..ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు.ఇంత జరిగిన జిల్లా, రాష్ట్ర నాయకత్వం పట్టించుకోకపోవడం దేనికి సంకేతామన్న  విమర్శలు వస్తున్నాయి.



## విజయవంతంగా ముగిసిన రంగవల్లిక పోటీలు

**-ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్మూర్ జడ్జి దీప్తి వేముల,సరళ రాణి. .**

**-ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ కి అభినందనల వెల్లువ..**

ఆర్మూర్, జనవరి 15 (జనంసాక్షి):
మహిళలు చదువులో ముందంజలో ఉంటూ కళలకు సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రాధాన్యమివ్వాలని ఆర్మూర్ జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఈఆర్ ఫౌండేషన్ అధినేత సీఏ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇస్సాపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు విజయవంతంగా నిర్వహించారు.విశిష్ట అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సరళ రాణి హాజరైనారు.గ్రామ స్థాయిలో ముగ్గుల పోటీలలో మహిళలు అత్యంత ఆదరణ పొందడం గొప్ప విషయమని రాజశేఖర్ ని అభినందించారు.ఈ ముగ్గుల పోటీ లలో ప్రథమ బహుమతి వేముల లత రూ.5000,ద్వితీయ బహుమతి షట్ పల్లి పూజ శ్రీ రూ.3000,తృతీయ బహుమతి టి.మేఘన రూ. 2000 చొప్పున ,అలాగే రెండు ప్రోత్సాహక బహుమతులు తాళ్ల యశశ్రీ,వన్నెల సాత్విక రూ. 1000 చొప్పున బహుమతులను గెలుపొందారు. పోటీలో పాల్గొన్న 95 మందికి కన్సోలేషన్ బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్,సడక్ ప్రమోద్,బదాం రాజ్ కుమార్,అమితాబ్ కిరాడ్, గంగా మోహన్,లక్ష్మణ్,దుర్గా శీను,సునంద,ఉమ్మెడ చిన్నయ్య, ధనంజయ్,దశరథ్,రాంచందర్, రాంప్రసాద్,నూకల శేఖర్,విఠోబా శేఖర్, రాజేశ్వర్,శంకర్,రమేశ్,గణేష్,సతీష్,సాగర్, ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, వైస్ చైర్మన్ తాళ్ళ నరహరి,వి.డి.సి అధ్యక్షుడు కొర్వ పొన్నం, బండి శ్రీహరి,సభ్యులు పాల్గొన్నారు.



## అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు

ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో నిత్యం ప్రజల కోసం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తోందని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారమే దీనికి అద్దం పడుతుందని చెప్పారు. ప్రభుత్వం పై నిత్యం ఏదో ఒక అంశంను తీసుకొని బురద జల్లుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ముందు పెట్టి బీఆర్ఎస్ అగ్ర నాయకులు పలు కార్యక్రమాల్లో కావాలని రాద్ధాంతం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే  అన్నారు. కరీంనగర్ లో ఇటీవల జరిగిన సంఘటన లో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరును చూసి ప్రజలు పట్ల, టిఆర్ఎస్ పట్ల అసహ్యం వ్యక్తం చేస్తున్నారని విజయరమణ రావు అన్నారు. కౌశిక్ రెడ్డి చెబుతున్నట్టు అసలు ప్రజా సమస్యలపై ఆయన ప్రస్తావించలేదని, కేవలం రాజకీయ అంశాలు, వ్యక్తిగత దూషణలు చేశారని ఇందుకు తానే ప్రత్యక్ష సాక్షి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండారి రమేష్, నామని రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, మాది సింగిల్ విండో చైర్మన్, కల్లేపల్లి జానీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నేత, దన్నాయక్ దామోదర్ రావు,,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కొమురవెల్లి చక్రధర్, దీకొండ శ్రీనివాస్, టి రాజ్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత పన్నాల రామన్న, ఎంపీడీవో దివ్యదర్శనరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, మాజీ వార్డ్ మెంబర్ లు, ముదిరాజ్ సంఘాల నాయకులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావును మాజీ సర్పంచ్ బండారి రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.



## పెరిగే ఆంజనేయస్వామి దేవాలయంలో టిటిడి గోపూజ

సుల్తానాబాద్,జనవరి 15(జనంసాక్షి) :
ముస్సిపల్ పరిధిలో పెరిగిద్ద ఆంజనేయ స్వామి ఆలయంలో కనుమ పండుగను పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ మనగుడి కార్యక్రమంలో భాగంగా బుధవారం పెరిగిద్ద ఆంజనేయస్వామి ఆలయంలో గో పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం పై తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ పెద్దపల్లి జిల్లా ధర్మచార్యులు మెంగని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించగా అర్చకులు కొండపలకల అభిలాష్ స్వామి పూజా కార్యక్రమం నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రజల్లో భక్తి భావము  పెంపొందించుటకై తిరుమల లో జరిగే కొన్ని కార్యక్రమాలను పలు గ్రామాలలోని దేవాలయాలలో పలు కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమం ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాల కార్యనిర్వహణ అధికారి రామిరెడ్డి ,కృష్ణమూర్తి సహకారం అందించినందుకు  చంద్రశేఖర్ కృతజ్ఞతలు  తెలిపారు ఇటి కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని గోపూజ కార్యక్రమం నిర్వహించి గోవుకు అష్టోత్తర శతనామ పూజ నిర్వహించి పసుపు కుంకుమలు వస్త్రాలు పూలు పండ్లు సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించారు ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ దేశ ప్రజలందరికీ సకల దేవతలు కొలువై ఉన్న గోమాత దీవెనలు అందరికీ ఉండాలని చంద్రశేఖర్ తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలోకత్తెర్ల పోచమల్లు ఎనగంటి సుభాషిణి నారాయణరావు గుబుడే, సంతోష్ ,రంజిత్ కుమార్ సాహితి దంపతులు, భక్తులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కోల ఇంద్రకరణ్ ను సన్మానించిన బీజేపీ నాయకులు**
ఎడపల్లి, జనవరి 15 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన కోల ఇంద్రకరణ్ ను బుధవారం బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు బిజెపి బోధన్ అసెంబ్లీ ఇంచార్జీ కూరెళ్ల శ్రీధర్, సీనియర్ నాయకులు కందగట్ల రామచందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సృజన్, మాజీ ఎంపిటిసి మంద సంజీవ్, బిజెపి నాయకులు చేతన్, బబ్బిలతో పాటు బిజెపి నాయకులు గెంటె శ్రీనివాస్, ప్రవీణ్, మురళి, కిరణ్, సుమన్, మదన్, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్‌ఫైరర్‌పై హెడ్ ఓవర్‌మ్యాన్ దాడి..



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే.11వ గనిలో షార్ట్‌ఫైరర్‌పై హెడ్ ఓవర్‌మ్యాన్ దాడి చేసిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే జీడీకే.11వ గనిలో మేడ అజయ్, ఈ.సి.నం. 0142909, రిలే-ఏలో షార్ట్‌ఫైరర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. హెడ్ ఓవర్‌మ్యాన్ (హెచ్‌ఓఎం) శ్రీనివాస్‌రావు తీవ్రపదజాలంతో దుర్భాషలాడారని, ప్రతి రోజు కులం పేరుతో దూషిస్తూ బుధవారం చొక్కా పట్టుకుని రూంలో తల, చెవిపై తీవ్రంగా కొట్టారని అజయ్ తెలిపాడు.దాడిచేస్తున్న సమయంలో సింగరేణి అధికారి పరశురాం,కొందరు ఉద్యోగులు ఆపినా ఆగలేదని బాధితుడు అజయ్ పేర్కొన్నాడు.నాపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచి, కులం పేరుతో దూషించిన హెడ్ ఓవర్‌మ్యాన్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్జీ-1 జీఎం, జీడీకే.11వ గని మేనేజర్,11వ గని ఏజంట్‌కు  అజయ్ వినతీపత్రం సమర్పించారు.కాగా, అజయ్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.



# ఐబి కాలనీ క్వాటర్స్‌లో ఉండలేకపోతున్నాం..

- పరిష్కారం చూపాలని కార్మిక కుటుంబాల ఆవేదన..
- ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చినా పరిష్కారం లేదు..
- రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి..

గోదావరిఖని, జనంసాక్షి:
స్థానిక ఐబీ కాలనీలో సిఐటియు బృందం పర్యటించింది. ఈ సందర్భంగా కార్మికులు..కార్మిక కుటుంబ సభ్యులు డ్రైనేజ్ సమస్య పరిష్కారం కాక క్వార్టర్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని, అంటురోగాల బారినపడి ఆసుపత్రి పాలవుతున్నామన్నారు. ఎన్నిసార్లు సివిల్ డిపార్ట్మెంట్‌కు వినతిపత్రం అందించి మొరపెట్టుకున్న ఇప్పటివరకు పరిష్కారం కాలేదని, క్వార్టర్లలో డ్రైనేజీ నీరు చేరి తిండి తినలేక పస్తులు ఉంటున్న పరిస్థితి ఉందన్నారు. డ్యూటీలు చేసి సేద తీర్చుకోవడానికి కనీసం నిద్రపోవడానికి ఉండలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల కుటుంబ సభ్యుల కనీస అవసరాలు తీర్చడంలో సివిల్ డిపార్ట్మెంట్ పూర్తిగా విఫలమైందన్నారు. క్వార్టర్స్, స్థానిక సమస్యలపై అనేక సంవత్సరం నుంచి సిఐటియు ఆందోళన చేసినప్పటికీ దున్నపోతుపై వర్షం పడ్డట్టు సింగరేణి యజమాన్యం వ్యవహరిస్తుందన్నారు. డ్రైనేజీ, మంచినీళ్ల, రోడ్ల సమస్య చూసినప్పటికీ కార్మికుల ఆవేదన అర్థం కావట్లేదా..అని చెప్పి యజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు. వారం రోజుల్లో పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున జీఎం అండ్ సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు, ఆరెపల్లి రాజమౌళి, మండే శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరిరావు, పెండ్లి తిరుపతిరెడ్డి, సానబోయిన సాయిప్రకాష్, కాలనీ కార్మిక కుటుంబ సభ్యులు 20 మంది వరకు పాల్గొన్నారు.



# ఐఎఫ్‌టీయూల విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ..

గోదావరిఖని, జనంసాక్షి :
బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణం, విస్తరణకై జనవరి 18న కొత్తగూడెంలో నిర్వహించే ఐ ఎఫ్‌టియుల విలీనా సభను జయప్రదం చేయాలని కోరుతూ గోదావరిఖని గంగానగర్‌లోని లారీల అడ్డవద్ద లైన్ లారీ డ్రైవర్ కార్మికులతో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రవికుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణకై ఉద్యమించాలని, ప్రైవేటీకరణ, కార్పొరేటికరణ విధానాలను ప్రతిఘటించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. జనవరి 18న కొత్తగూడెంలో నిర్వహించే ఐఎఫ్‌టియుల విలీన సభ, ర్యాలీకి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ఎం.మహిపాల్, అసంపల్లి సతీష్, గజ్జల వెంకటి, జనగాం రాజన్న, ఆకుల సురేష్, ఎస్.సత్యనారాయణ, దివాకర్,అనిల్, దుబ్బ రాజయ్య, ఏనుగంటి సతీష్ (లడ్డు) తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశం కొరకు అవగాహన కార్యక్రమం



సైదాపూర్ జనవరి 15( జనంసాక్షి) మండలంలోని దుద్దెనపల్లి పెరిక పల్లి గ్రామాలలో మల్లాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల కళాశాల ఆధ్వర్యంలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు ముద్రబోయిన అనూష గారు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకులాల్లో ఖాళీల భర్తీ కోసం 2025 -26 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రకటన విడుదల చేసింది అన్నారు దీనిలో భాగంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మరియు జనరల్ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలు ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6 నుండి తొమ్మిదవ తరగతి ఖాళీలకు గౌలిదొడ్డి అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు మరియు ఖమ్మం పరిధిలోని ఎస్టీ గురుకులాల్లో 8వ తరగతి ప్రవేశాలు ఒకే ప్రవేశ పరీక్ష ద్వారా నిర్వహించబడుతున్నాయి అన్నారు కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ ఎస్సీ గురుకుల సైనిక్ స్కూలు మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశం పొందగోరు వారు ఇదే ఎంట్రెన్స్ ద్వారా ప్రవేశం పొందుతారు అని తెలిపారు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రలతో పాటు అభ్యర్థి బోనఫైడ్ సర్టిఫికేటు మరియు ఫోటో సంతకం ఉండాలి అని తెలిపారు దరఖాస్తు చివరి తేదీ ఫిబ్రవరి 1వ తేదీగా ప్రకటించారని ప్రవేశ పరీక్ష 23 ఫిబ్రవరి 2025 తేదీన ఉంటుందని తెలిపారు కావున ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారం శ్రీనివాసు మరియు పెరిక పల్లె కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ కాశవేణి రవీందర్ రామాచారి అధ్యక్షుడు పాల్గొన్నారు గు%శీ%దారం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గురుకులంలో విద్యా ప్రమాణాలు పెంచే విధంగా నూతన రిక్రూట్మెంట్ నిర్వహించి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్ 40 శాతం పెంచి వారి విద్య ,ఆరోగ్య విషయాలలో 24 గంటల పర్యవేక్షణకు అధికారులను నియమించినట్లు గ్రామస్తులకు తెలియజేశారు కావున గురుకులం ఎంట్రెన్స్ పరీక్షను విజయవంతం చేసి మీకు తెలిసిన వారికి కూడా తెలియజేయాలని గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆడేపు రాజు, కానుగంటి బిక్షపతి ,వీరన్న, రవీందర్ పోతరాజు లచ్చయ్య, బోళ్ళ శంకర్ ,ముత్యాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం..

గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక ప్రెస్‌క్లబ్ సభ్యుడు సిరిశెట్టి చిరంజీవి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన బిగ్ టీవీ రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. మృతిచెందిన చిరంజీవి కుటుంబానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆర్థిక సాయాన్ని అందించారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ గాంధీనగర్‌లోని చిరంజీవి ఇంటికి వచ్చి ఆయన భార్య, పిల్లలను ఓదార్చారు. అనంతరం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వపరంగా కూడా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ పక్షాన ఎమ్మెల్యేకు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# 'ఖని'లో కైట్ ఫెస్టివల్..



గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక పీజీ కాలేజీ గ్రౌండ్‌లో కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా భోగి మంటలను అంటించారు. అనంతరం పతంగిని ఎగరవేశారు. పారిశ్రామిక ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు, మేధావులు సింగరేణి కార్మికులు, వ్యాపార వేత్తలు, యువకులు, విద్యార్థులు,సబ్బండ వార్గాలు, కుటుంబ సభ్యు లందరూ అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ క్లబ్ నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామార్శ

ఎల్లారెడ్డిపేట, జనవరి 15, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పులి లలిత భర్త రాజు మృతిచెందగా ఆ కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామార్శించారు. లలిత భర్త పులి రాజు ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తూ మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం రాచర్ల తిమ్మాపూర్ తండాలో వారం రోజుల క్రితం అజ్మీర లింబియా నాయక్ గుండెపోటుతో మృతిచెందగా భార్య ప్రమీల, కొడుకు రామస్వామిలను పరామార్శించారు. దుమాల గ్రామానికి చెందిన కానాపురం రాజు బొంబాయిలో కూలీ పని చేసుకుంటూ ప్రమాదంలో మృతిచెందగా భార్య ఉష, కొడుకు గణేష్‌లను పరామార్శించారు. పరామార్శించిన వారిలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, డైరెక్టర్ సూడిది రాజేందర్, నాయకులు భాస్కర్, మల్లారెడ్డి, పరుశరాములు, నాగరాజు, గంగయ్య, కదిరె శ్రీనివాస్ గౌడ్, సతీష్‌లు పాల్గొన్నారు.

# ముల్కనూర్ లో సంక్రాంతి ముగ్గుల పోటి



**కరీంనగర్ జనవరి 15 (జనంసాక్షి) :**
చిన్న ముల్కనూరు గ్రామంలో సంక్రాంతి రోజున ముగ్గుల పోటీలు ఇండియన్ ఫార్మసీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో కయ్యం తిరుపతి అండ్ మిత్ర బృందం ఘనంగా పోటీలు, ఆహ్లాదకరమైన ఫన్నీ గేమ్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫార్మసీ వారు నారాయణ ప్రవీణ్ రాము, గ్రామంలో ఆర్గనైజర్లుగా ఈశ్వర్, చంద్రశేఖర్, శ్రీకాంత్, సంపత్ కుమార్, బ్రహ్మచారి, వెంకటేష్, మహేష్, సతీష్, కైలాసం, విక్రమ్, శ్రీధర్, సురేష్, గుండ సాయి, సాంబయ్య, అందరు చాలా చక్కగా పాల్గొని కోఆర్డినేషన్ చేశారు. ఈ కార్యక్రమాన్ని బండ సంధ్యారాణి, మద్రి రజిత, దొబ్బాల భావాని కార్యక్రమ నిర్వాహణ చేసారు. గెలుపొందిన వారికి 6 కన్సిలేషన్ బహుమతులు, ముగ్గుల పోటీలో పాల్గొన్న వారందరికీ 43 సభ్యులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే ఫన్నీ గేమ్స్ లో పిల్లలు, పెద్దలు చాలా సంతోషంగా ఫీలయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భముగా.. శివరాత్రి కి 41 రోజుల ముందుగా శివదీక్షలు..

## నేటి (గురువారం)నుండి శివనామ సంకీర్తనతో మారు మ్రోగనున్న... హర హార ఆలయాలు



**రాయికల్ నవరి 15 (జనంసాక్షి ):** రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామములో గల శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో (శివాలయం)లో ప్రతి సంవత్సరం ... మహా శివరాత్రి సందర్భముగా 41 రోజుల ముందు నుండి శివ దీక్షలు తీసుకోవడం ఆనవాయితీగా వస్తుంది.... గ్రామములో గల శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం.. పునః ప్రతిష్ట జరిగిన సం త్సరం నుండి శివ భక్తులు అందరు శివ దీక్షను స్వీకరించి... 41 రోజులు మండల కాలం ఎంతో భక్తి శ్రద్ధలతో శివ దీక్ష స్వాములు శివారాధానలో నిమగ్నమై సకల చర చర జీవారసులకు సృష్టి కర్త అయిన హర హార మహాదేవుని స్మరిస్తూ... 41 రోజులు ఓం... నమః శివాయ అనే పంచాక్షరీ మంత్రాన్ని పఠిస్తూ... నిత్యా భజన కార్యక్రమంలో భగవాన్ నామ స్మరణ శివనామ స్మరణాన్ని జపిస్తూ... ముక్కంటి ఈశుని కరుణ కటాక్షం పొందుటకై... శివ నామ స్మరణ నే ఏకైక మార్గం అని.. భక్తుల ప్రాగడా సంకల్పం... దాదాపు గా గత 22 సంవత్సరం ల నుండి భక్తులు శివ దీక్ష ను స్వీకరిస్తున్నారని శివదీక్ష ప్రారంభ గురు స్వామి వైదిక పురోహితులు అంగడి మఠం భువనేశ్వర్ గురు స్వామి మరియు ఆలయ అర్చకులు గురు లింగు మఠం విక్రమ్ స్వామి మాట్లాడుతూ... దీక్ష లు అన్నింటిలో ప్రాచీనమైన దీక్ష శివ దీక్ష అని... ఆనాడు శ్రీరాముడు సైతము శివ దీక్ష స్వీకరించినట్లు ఆధారములు కలవు అని ...తెలుపుచు... ఇట్టి శివదీక్ష తీసుకొన్న స్వాములు అందరికి... ప్రతి సంవత్సరం 41 రోజులు గాను స్వాములు అందరికి, భిక్ష మరియు అల్పాభిక్ష ను శివదీక్ష అన్న దాన వెల్ఫేర్ సొసైటి ఏర్పరిచి అట్టి సొసైటి ద్వారా ప్రతి నిత్యం స్వాములు అందరికి భిక్ష, ఆల్పాభిక్ష ను ఏర్పాటు చేయడం జరిగినది అని గత 15 సం..ల నుండి ఇట్టి కార్యక్రమము కొనసాగుతోంది అని శివదీక్ష అన్నదాన వెల్ఫేర్ సొసైటి అధ్యక్ష, కార్యదర్శి అయిన చిట్యాల భూమయ్య, నామని లక్ష్మినర్సయ్య గార్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శివ స్వాముల అన్న దాన ట్రస్టు కార్యవర్గం సభ్యులు డా.మోర గణేష్, మండ రాజిరెడ్డి, యాదవనేని రాజలింగం, బండారు ముత్తయ్య, నామని శేఖర్, గోడ్డండ్ల శ్రీనివాస్ మరియు హనుమాన్ భజన మండలి సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఓం... నమః శివాయ... శివాయ నమః.



## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో గోపూజ

యైటీంక్లయిన్ కాలని జనవరి 15 (జనంసాక్షి) :

పట్టణములో మన గుడి కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర ఆలయంలో బుధవారం గోపూజ నిర్వహించారు. శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం జిల్లా కన్వీనర్ కృష్ణమూర్తి ఆదేశాల మేరకు 8వ కాలని ధర్మచార్యులు సదానందం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు, భానుచార్యులు పలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి గోవులకు పూజలు నిర్వహించారు. ఆనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాధాకృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పంచాయితీ కార్యదర్శుల సమావేశం

### రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

గాంధారి జనవరి జనం సాక్షి

గాంధారి మండల కేంద్రంలో ఎంపీడీవో మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వే అంశాల పైన నాలుగు రోజుల పాటు గ్రామ సభ లు జరుపడం జరుగుతుంది. రైతు భరోసా తదితర అంశాలపై మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ఎంపిడిఓ రాజేశ్వర్, డి.యల్.పి.ఓ ఎల్లారెడ్డి సురేందర్, యం.పి.ఓ లక్మి నారాయణ ,యం.ఆర్.ఓ సతీష్, రెడ్డి, డిప్టి యం.ఆర్.ఓ రవి కుమార్, ఏవో రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.



## ముల్కనూరులో ఘనంగా ముగ్గుల పోటీలు

చిగురుమామిడి, జనవరి 15(జనం సాక్షి)

మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇండియన్ ఫార్మసీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ముల్కనూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కయ్యం తిరుపతి మరియు ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ఆచారాలకు అనుగుణంగా ముగ్గుల పోటీలు, ఫన్నీ గేమ్స్ నిర్వహించడం గ్రామస్తులను ఎంతో ఆహ్లాదంగా గడిపేలా చేశాయి.ముగ్గుల పోటీలో మహిళల మధ్య జరిగిన స్నేహపూర్వక పోటీలో బండి సంధ్య, మర్రి రజిత, దొబ్బల భవానిలు విజేతలుగా నిలిచారు. అంతేకాకుండా పోటీలో పాల్గొన్న 43 మంది మహిళలందరికీ బహుమతులు అందించి వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫార్మసీ నిర్వహకులు నారాయణ, ప్రవీణ్, రాము, పోటీలకు ఆర్గనైజర్లుగా వ్యవహరించిన ఈశ్వర్, చంద్రశేఖర్, శ్రీకాంత్, సంపత్ కుమార్, బ్రహ్మచారి, వెంకటేష్, మహేష్, సతీష్, కైలాసం, విక్రమ్, శ్రీధర్, సురేష్, గుండ సాయి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ సర్పంచ్ బండారి రమేష్



సుల్తానాబాద్,జనవరి 15(జనంసాక్షి) :

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బండారి రమేష్ మాట్లాడుతూ దశలవారీగా గొల్లపల్లి గ్రామంలో పెండింగ్లో ఉన్నటువంటి పలు సమస్యలను, పరిష్కారం చేసి,అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నామినీ రాజి రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డులపై రివ్యూ సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

నాగిరెడ్డిపేట,జనవరి 15 జనం సాక్షి.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 26న ప్రవేశ పెట్టనున్న నూతన సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయము,రైతు భరోసా పథకాల గురించి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు,అంగన్వాడి టీచర్లకు, ఆశా వర్కర్లకు ఎంపీడీవో ప్రభాకర్ చారి,తాసిల్దార్ శ్రీనివాస్ కలిసి రివ్యూ సమావేశం నిర్వహించి పథకాల దరఖాస్తుల పరిశీలనపై శిక్షణ సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ ఉన్నారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31..

గోదావరిఖని, జనంసాక్షి:

లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్ ) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31,2025 ఆఖరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే నగరపాలక సంస్థ కార్యాలయంలోని పట్టణ ప్రణాళికా విభాగంలో సంప్రదించాలని కమీషనర్ (ఎఫ్ఏసీ), పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ ఒక ప్రకటనలో కోరారు.గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్ననాటి విలువపై 14శాతం మొత్తాన్ని రుసుంగా చెల్లిస్తే సరిపోతుందని అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు.ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నవారు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పసుపు బోర్డు ఏర్పాటు హర్షణీయం

### బిజెపి సీనియర్ నాయకులు అరె రమేష్



ఇబ్రహీంపట్నం , జనవరి 15,(జనం సాక్షి): నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేయటం హర్షనియం అని ఇబ్రహింపట్నం మండలం భారతీయ జనతా పార్టీ సినియర్ నాయకులు అరె రమేష్ అన్నారు. బుధవారం రమేష్ మాట్లాడుతు గతంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిజామాబాద్ లో పర్యటన లో భాగంగా నిజామాబాద్ ఎంపీ దర్మపురి అరవింద్ సహకారం తో కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా,సంక్రాంతి సందర్భంగా మంగళవారం ప్రారంభిచటం తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమం తోపాటు పసుపు రైతులకు బోడు ఏర్పాటుతో రైతులకు పసుపు మంచి ధరలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామలలో పసుపు భోర్డు సంబరాలు జరుపుకుంటామని,పసుపు బోర్డు ఏర్పాటుకు సహకరించిన కేంద్ర,రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాగిరెడ్డిపేట్ లో ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

నాగిరెడ్డిపేట,జనవరి 15 జనంసాక్షి
మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు.ఆడపడుచులు వాకిళ్ళలో కల్లాపు చల్లి ముగ్గులను వేసి రంగులు వేయడంతో ప్రతి ఇల్లు రంగవల్లికలతో కలకలలాడింది.పండగ సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.చిన్నారులు పతంగులు ఎగరవేస్తూ ఆనందోత్సవాల మధ్య సంక్రాత్రి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.స్థానిక మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి సైతం సంక్రాంతి వేడుకల్లో పాల్గొని పతంగి ఎగరవేసి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇండ్లలో ఆడవారు పిండి వంటలు ప్రత్యేక వంటలు చేసుకొని కుటుంబసభ్యులందరూ సుఖ సంతోషాలతో పండుగను జరుపుకున్నారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు



నిజంసాగర్ జనవరి 15 (జనంసాక్షి)
నిజంసాగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే సంక్రాంతి పండుగను వాకిలలో ఆడపడుచులు రంగురంగుల రంగవల్లికలను వేస్తూ పండుగను జరుపుకున్నారు. పట్నం నుండి ప్రత్యేకంగా పండుకో కొరకు పల్లెటూర్లకు ప్రజలు చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు గాలిపటాలను ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు, ప్రతి ఏడు లాగే భోగి, కనుమ పండుగలను జరుపుకున్నారు.

# కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఐఎన్టియూసి యూనియన్

- ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్
- ఓసీపీ-1లో ఐఎన్టీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ

యైటీంక్లయిన్ కాలని జనవరి 15 (జనంసాక్షి) :
కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సమస్యల పరిష్కరమే దిశగా ఐఎన్‌టీయూసీ ముందుంటుందని కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. బుధవారం ఓసీపీ-1 ప్రాజెక్టు ఆవరణలో ఐఎన్టీయూసీ క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. యూనియన్‌పై నమ్మకంతో ఆర్జీ-3 ఏరియాలో సంవత్సరం క్రితం గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసమే ఐఎన్టియూసి ముందుంటు పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గని పిట్ సెక్రెటరీ వెంకటస్వామి గౌడ్, మాదుగుల ప్రభాకర్ రెడ్డి, సయ్యద్ సలీం, కొలిపాక సారయ్య, ఎండి. ఆరిఫ్, తోకల ప్రవీణ్ రెడ్డి, సతీష్ కుమార్, రాజన్న, రంగు దిలీప్, ఎండి. మజార్, తదితరులు పాల్గొన్నారు.



# మోర్మురులో ముత్తైదువులకు వాయినం..

రామగుండం, జనంసాక్షి:
మహాసంక్రాంతి పార్వదినాన్ని పురస్కరించుకొని కనుమ పండగ సందర్బంగా అంతర్గాం మండలంలోని మొర్మర్ గ్రామంలో బుధవారం పురోహితురాలు మోడల్ అంగన్వాడీ టీచర్. అంగన్వాడీ టీచర్ల సంఘం మండల అధ్యక్షురాలు పెండ్యాల విమల ఆధ్వర్యంలో.పార్వతి లక్ష్మి సరస్వతి దీవెనలు ఉండాలని కోరుతూ ముత్తైదువులకు వాయినం ఇచ్చారు.



# నాగారంలో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్

మంథని, (జనంసాక్షి) :
హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. మంగళవారం మంథని మండలం నాగారం గ్రామంలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి గోదావరిఖనికి చెందిన పరిషి టిం, ద్వితీయ బహుమతి జిజి 8 ఇంక్లైన్ వారు గెలుపొందారు. ఎస్ ఆర్ కె వాటర్ ప్యూరిఫై, తను ఆఫ్ సెట్ ప్రింటర్స్, బెల్లంకొండ దయాకర్ రెడ్డిలు టోర్నమెంట్ కు సహకారం చేశారు. మంథని ఏఎస్ఐ మల్లేశం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ పెద్దలు, ప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న జగిత్యాలకు మంద కృష్ణమాదిగ రాక




రాయికల్ జనవరి15 (జనంసాక్షి):
రాయికల్ మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల ఆధ్వర్యంలో గ్రామ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం వేణు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ సారథ్యంలో వేల గొంతులు లక్ష దప్పులతో హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7న భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈనెల 24న జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ రానున్నారని ప్రతి గ్రామం నుండి డప్పు కళాకారులు, మాదిగ మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

నాగిరెడ్డిపేట,జనవరి 15 జనంసాక్షి
సంక్రాంతి పండగ సందర్భంగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశం సారం నిర్వహించడం జరిగింది.ఆయా గ్రామాల నుంచి క్రీడాకారులు క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్నారు.క్రికెట్ టోర్నమెంట్ ముగిసినందున టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు నగదును అందజేయడం జరిగిందని మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్ తెలిపారు.మొదటి బహుమతిని పోచారం గ్రామ క్రీడాకారులు కైవసం చేసుకున్నారు.రెండవ బహుమతి జప్తి జాన్కంపల్లి గ్రామ క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. ఇరువురి గ్రామాల క్రీడాకారులకు 7,777 మరియు 5,555 మొదటి రెండవ బహుమతులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగిందని మండల మైనార్టీ అధ్యక్షులు హిమం తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట గ్రామ మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమామ్,సీనియర్ నాయకులు వస్త్రం నాయక్, క్రిస్టఫర్, నర్సింహారెడ్డి,ఫారుక్,షాహిద్, బాసుమియా, సుధాకర్,మురళి గౌడ్,రవి గౌడ్,మధు,శ్రీరామ్ గౌడ్,నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# బోయిని పేటలో అంగరంగ వైభవంగా లక్ష్మీ దేవర బోనాల జాతర

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున బోనాలు సమర్పించిన మహిళలు



మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు బోయిన్ పేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవి బోనాల జాతర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వతాగగా బంతిపూలతో దేవాలయం చుట్టూ సువర్ణ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లక్ష్మీదేవికి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. లక్ష్మి దేవర పట్నాలు వేసి అమ్మవారి బండారిని తీసుకొని ముడుపులు చెల్లించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున నిర్వహించే ఈ లక్ష్మి దేవర బోనాల జాతరకు వేలాదిమంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా అమ్మవారి అండ తప్పకుండా ఉంటుందని అడిగిన వరాలు ఇచ్చే మహాలక్ష్మి దేవిగా అభయమిస్తుందని భక్తుల విశ్వాసం.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలు

మంథని, (జనంసాక్షి) :
ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69వ జన్మదిన వేడుకలు బిఎస్పి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపించేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్, జిల్లా అధ్యక్షులు ఇరుకిల్ల రాజనర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గొపాల్ యాదవ్, కోశాధికారి పులిపాక బోందాల, పెద్దపల్లి నిమాజీ జిల్లా అధ్యక్షులు గోట్టె రాజు, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, రామగుండం నియెజకవర్గ ఇంచార్జ్ ఇరుకిల్ల కనుకయ్య, అధ్యక్షులు జనగామ లింగయ్య, పెద్దపల్లి నియెజకవర్గ కార్యదర్శి సాతురి అనిల్, మళర్ మండల అధ్యక్షులు నక్క మహెష్, ఎస్ సంపత్, మంథని నియెజకవర్గ సినియర్ నాయకులు ఇరుగురాల సదానందం, మల్లరపు రవిందర్, రామగిరి మండల అధ్యక్షులు రేణికుంట్ల మల్లేష్, బూడిద సంజి, మంథని నియెజకవర్గనాయకులు రామ్షాన్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, బీవిఎఫ్ జిల్లా నాయకులు మచ్చ రాహుల్ ఇరుగురాల సాగర్, రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు మాహాంకాలి మహెష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద్, గోదవరిఖని పట్టణా ఆధ్యక్షులు సిరికోండ సది, నీలం గణేష్, తాంద్ర శంకర్ తాంద్ర శంకర్, జనగామ రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలి: ఎంవిఐ వంశీధర్



ఎల్లారెడ్డిపేట, జనవరి 15, (జనంసాక్షి) :
ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలని వాహన తనిఖీ అధికారి ఎంవిఐ వంశీధర్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆటో యూనియన్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటర్ వాహన తనిఖీ అధికారి వంశీధర్, సహాయక వాహన తనిఖీ అధికారి పృథ్వి రాజు వర్మలు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా రాజన్నసిరిసిల్ల జిల్లాలో సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయన్నారు. ఎల్లారెడ్డిపేటలో గత 30 సంవత్సరాలుగా ఆటో యూనియన్ నిర్వహిస్తున్నారని సుమారు 200 ఆటోల వరకు ఉన్నాయని ట్రాఫిక్ నిబంధన ప్రకారమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని,ం ఎక్కువమందిని ఎక్కించుకోకూడదని ఆటో డ్రైవర్లకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రశాంత్, సంజన మోటర్ డ్రైవింగ్ స్కూల్ నిర్వహకులు కట్టెల బాబు, ఆటో యనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కట్టెల బాలయ్య, ఆటో యూనియన్ ప్రతినిధులు నర్రా మల్లారెడ్డి, గడ్డం శ్రీనివాస్, పాములు భాస్కర్ గౌడ్, కదిరే చంద్రయ్య, కంచర్ల మల్లారెడ్డి, సోమారపు అంజయ్య, రేండ్ల దేవయ్య, లింబ్రాది, షేక్ అబ్దుల్ హుస్సేన్, ముష్కం శ్రీనివాస్, పర్శరాములుగౌడ్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి

ఆర్మూర్, జనవరి 15 ( జనం సాక్షి):
రోడ్డు ప్రమాదాల భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రోడ్డు రవాణా శాఖ జాయింట్ కమిషనర్ మామిళ్ళ చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో రోడ్డు ప్రమాద మాస ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. 18 నుండి 30 సంవత్సరాల యువత ప్రమాదాల బారిన పడి మరణిస్తురన్నారు. పరిమితికి మించిన వేగం, భద్రతా నియమాలు పాటించకపోవడం, అప్రమత్తత వల్లే ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. ఎడ్యుకేషన్, ఎన్ఫోర్స్మెంట్, ఇంజనీరింగ్ ,ఎమర్జెన్సీ అనే నాలుగు అంశాలతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో గ్రామ పట్టణ స్థాయిలలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ జిల్లా లో వివిధ శాఖ ల సమన్వయం తో రోడ్డు ప్రమాదాల నివారణ కు కృషి చేస్తున్నామన్నారు
ఆర్మూర్ మోటారు వాహన తనిఖీ అధికార వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, ప్రతి వాహనం ఫిట్ నెస్ కలిగి ఉండాలని, వాహనం నడిపే ప్రతీ డ్రైవర్, సంబంధిత డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎంవీఐ లు రాహుల్ కుమార్, కిరణ్ కుమార్,ఏవో ప్రహ్లాద్,ఏఎంవిఐ లు శ్రీనివాస్,సాగర్,డాక్టర్ మధు శేఖర్.పవన్ కళ్యాణ్ వివిధ వాహనాల డ్రైవర్లు, వాహన దారులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు అందజేత..

మల్లాపూర్ , జనవరి15 (జనంసాక్షి)
మల్లాపూర్ పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో గ్రామస్థాయి బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 24 జట్లు పాల్గొనగా బుధవారం ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించగా గోపిడి రవి ,వీరేంద్ర చారి విజేతలుగా సిరిపూర్ వసంత్ , సాతర్ల రాజమౌళి లు రన్నరప్ గా నిలిచారు.వారికి స్థానిక ఎస్సై కే రాజు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డిలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ చిప్పరాజు,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ,లీడర్స్ మల్లయ్య , రవీందర్, సత్యం, రాజాం , యూత్ సభ్యులు సిరిపురం వినోద్ , అందే సన్నీ , చిప్ప అంజి , కొండవత్తిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు..




గంభీరావుపేట జనవరి 15(జనం సాక్షి ):
గంభీరావుపేట మండల కేంద్రంలోని టీఎస్ఆర్టీసీ, కొత్త బస్టాండ్ ఆవరణలో, బస్టాండ్ కంట్రోలర్ తోడేటి చంద్రయ్య అధ్యక్షతన దోసల గూడెం కాలనీ మహిళలకు ముగ్గుల పోటీలు, నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులు గా సిరిసిల్ల డిపో మేనేజర్ ఏ. ప్రకాష్ రావు, మాట్లాడుతూ మీ అందరి సహకారం తో బస్టాండు అభివృద్ధి కి కృషి చేస్తాను అని .... పోలీస్ శాఖ నుండి వీరయ్య తో మహిళలు వేసిన ముగ్గులను పర్యవేక్షించి మొదటి,బహుమతి మల్యాల ప్రియాంక, మద్దెల నవిత, రెండవ బహుమతి జంగ టిన, జీడి కావేరి, టేకుమళ్ళ పావని, మూడవ, నల్ల బృందావని, రెడ్డి మల్ల కీర్తన, టేకుమల్లభరణి, నాలుగవ. కన్సోలేషన్ బహుమతిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి దాసరి గురు సాయి, యువకులకు, పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు క్యాష్ మనీ, బహుమతులు అందజేసినారు.అనంతరం అతిథులకు, దోసల గూడెం 5 కుల సంఘ అధ్యక్షులకు శాలువాలు, పూలమాలలతో సత్కరిస్తు మెమోంటోలు బహుమతులు అందించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దోశల ఉపేంద్ర, టేకుమల్ల బాలయ్య, బొంబాయి మల్లేశం, గాదం శంకర్, తోడేటి సుదర్శన్. మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నరేంద్ర మోడీ, అరవింద్ చిత్రపటాలకు పాలభిషేకం



ఎడపల్లి, జనవరి 15 ( జనంసాక్షి ) : పసుపు బోర్డును ప్రకటించిన సందర్భంగా బుధవారం బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ ఆధ్వర్యంలో పసుపు బోర్డును అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, నాయకులు కందగట్ల రామచందర్, సృజన్, గెంటె శ్రీనివాస్, ప్రవీణ్, సంజీవ్, మురళి, కిరణ్, సుమన్, మదన్, రాము, రాజు, చేతన్, బబ్బి తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలి



లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు.
ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి, భూమిలేక, గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు. క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ. చ. తప్పకుండా పాటించాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మి కిరణ్,ఆర్డీఓ లు మహేశ్వర్, రమేష్, మున్సిపల్ రెవిన్యూ అధికారులు, ఎంపీ డిఓ లు తదితరులు పాల్గొన్నారు.

### నరేంద్ర మోదీ అరవింద్ ధర్మపురి కీ పాలాభిషేకం

**నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు**
**హర్షం వ్యక్తం చేస్తున్న మల్లాపూర్ మండల రైతులు**
**పల్లె గంగారెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన గోపిడి శ్రీనివాస్**

మల్లాపూర్ : జనవరి14 (జనంసాక్షి)
మల్లాపూర్ మండల కేంద్ర లో భరతమాత కూడలి వద్ద స్థానిక రైతులు బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్బంగా మల్లాపూర్ బీజేపీ పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో చేరడానికి ముందు రైతులు కోసం జగిత్యాల నుంచి నిజామాబాద్ పాదయాత్ర చేసి, రైతులను జాగృతం చేసి పసుపు రైతుల దశబ్దం కళ కోసం ఉద్యమం చేసిన మొదటి వ్యక్తి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ భారతీయ జనతా పార్టీలో చేసిన తరువాత పార్లమెంట్ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట కోసం నరేంద్ర మోదీ తో మాట్లాడి మోదీ ద్వారా ప్రకటించిన జాతీయ పసుపు బోర్డు ను నిజామాబాద్ లో ఏర్పాటు చేయడం చాలా సంతోషం గా ఉంది అన్నారు. కోరుట్ల లో నవోదయ స్కూల్ కూడా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం భారతీయ జనతా పార్టీ ఇచ్చిన మాటను నిలుపుకోవడం లో ముందు ఉంటుంది అన్నారు. పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరించి రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా పని చేయాలి అన్నారు.

## రుద్రంగిలో ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

రుద్రంగి( జనంసాక్షి ) :ఈ రోజు రుద్రంగి మండల కేంద్రంలో బీఎస్పీ రుద్రంగి మండల అధ్యక్షుడు దయ్యాల ఉదయ్ అధ్యక్షతన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి గారి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చెసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా %వఓ% మెంబర్ కట్కూరి శంకర్ ముఖ్య అతిది గా హాజరు అయి మాయవతి గారి పరిపాలనలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చేసింది అని నోయిడా లో దేశంలో మొట్టమొదటిసారిగా ఫార్ములా ఈ రేస్ నీ నిర్వహించి సంచలనం సృష్టించింది అని అగ్రకుల పేదలకు కూడా పది శాతం రిజర్వేషన్ కల్పించి అందరికీ సమన్యాయం చేసింది అని కొనియాడారు ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి కాదాసు మహేందర్ రుద్రంగి మండల ఉపాధ్యక్షుడు లింగాల రవి, ప్రధాన కార్యదర్శి ఏనుగందుల సతీష్, పోసు తిరుపతి సీనియర్ నాయకులు కట్కూరి రమేష్, దర్శనం గంగాధర్, సుంచు అనిల్, కాదాసు అరుణ్, కాదాసు సంతోష్, పడాల రవి,గసికంటి సురేష్, కట్కూరి రమేష్, దర్శనం జగదీష్,లింగంపెల్లి గంగారాం